


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 311 శనివారం 29-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## అడ్డగోలు అక్రమ పెర్మిషన్స్ ఇచ్చిన కార్యదర్శి పై
# న్యాయపోరాటం చేస్తున్న గజ్జి సునీత..

అక్రమ పర్మిషన్స్ తో దౌర్జన్యంగా మా ఇంటి పిల్లర్ ను కట్ చేసి ఇష్టారాజ్యాంగా మా ఇంటి పిల్లర్ పై గోడను నిర్మిస్తున్నాడని, జాయింట్ వాల్ ఉన్నదంటూ,సెటిల్ మెంట్ పేరున బలవంతంగా వ్యక్తిగత మంది మార్బలంతో బయభ్రాంతులకు గురించేస్తూ ఇంటిపైకి ఎక్కి పిల్లర్ కట్ చేసాడని.బాధితురాలు పోలీస్ కంప్లైన్ ఆశ్రయించింది,సకాలంలో పోలీస్ లు స్పందించక పోగా ఎస్పీని సంబంధిత పై అధికారులను ఆశ్రయించింది. ఎట్టకేలకు ఇంటి జాగకు సంబంధించిన తప్పుడు హద్దుల తో గ్రామ కార్యదర్శి అక్రమ పెర్మిషన్ ఇచ్చాడు అని తేలింది, సమాలోచన చేసిన పెద్దమనుషులు జాయింట్ వాల్ లేకుండానే ఎవరి జగలో స్థలం లో వాళ్ళు కట్టుకోవాలి, ఒకరి ఇంటిపై ఇంకొకరు సంబంధం లేకుండా కట్టుకోవాలి అని పరిష్కారం చేసిన విషయం విదితమే...



- జాయింట్ వాల్ పెర్మిషన్ ఉన్నది అంటూ ఫేక్ పెర్మిషన్ ను గ్రామ పంచాయితీ లో పొందుపరిచిన గ్రామ కార్యదర్శి...
- జాయింట్ వాల్ ఉన్నాక ఎందుకు నా పిల్లర్ పై కట్టలేదు, భవిష్యత్తులో నాకు మోసం చేయడానికి ఈ మోసానికి పాల్పడ్డారు అంటూ ఆరోపణలు చేస్తున్న బాధితురాలు
- ఫేక్ పెర్మిషన్ ఇచ్చాడంటూ ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్న బాధితురాలు..
- పంచాయితీ కోర్టు పరిధి లో ఉన్నది. మాకు సంబంధం లేదంటున్న పోలీస్ లు
- జిల్లా ఎస్పీ ని ఆశ్రయించిన బాధితురాలు.



తొలి సమయం ePaper.tholisamayam.in Tholisamayam.in
05 Aug 2025 - Page 2

వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో రాహుల్ పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దేశ సైన్యాన్ని అవమానించేలా మాట్లాడారని ఆరోపిస్తూ 2022లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి న్యాయస్థానంలో ఫిర్యాదు దాఖలు చేశారు.

### వాస్తు కోసం మా ఇంటి పిల్లర్ పై భలవంతంగా గోడ నిర్మాణం...

ఇబ్బందులు పెడుతున్నారు.నేను అడ పిల్లలు ఉన్న దానను నన్ను కాపాడండి అని గజ్జి సునీత అనే బాధితురాలు తన సమస్యను ఓ ప్రెస్ నోట్ ద్వారా తెలియ జేశారు.."

బాధితురాలు గజ్జి సునీత వివరాలప్రకారం: నేను ఇంటి నెంబర్ 4-163 రిజిస్ట్రేషన్ నెంబర్ 467/1989 గల గృహాన్ని కొన్నాను అట్టి డాక్యుమెంటు రిజిస్ట్రేషన్ నెంబర్ 12 242 అఫ్ 2021 నాకు ఉత్తరాన గృహస్థలం గజ్జి సోమయ్య ది కలదు ఇట్టి స్థలాన్ని సాదు సంపత్ అనే అతను కొన్నాడు అయితే తాను కొన్న స్థలంలోనే తాను ఇంటి నిర్మాణ చేయదానికి బదులు నా ఇంటిగోడను అనుకొంటూ రాను రాను మొత్తం నా ఇంటి ఫిల్లర్ పై గోడను అక్రమంగా కడుతున్నాడు అని ఆరోపణలు చేస్తోంది.. అయితే ఎప్పుడో జమానా లో కొన్న అట్టి ఇంటి స్థలానికి వాస్తు ఉన్నా లేకున్నా అతనే బాధ్యుడు, అతనికి ఉన్నంతలోనే వాస్తు ప్రకారం కట్టుకోవాలి కాని మా ఇంటిఫిల్లర్ పైకి గోడకడుతున్నాడు, నేను అభ్యంతరం చెబుతున్నాను కాని పెద్దమనుషుల తీర్మానం అంటూ ఒక వైపు చెప్పు కుంటూనే నాఇంటి గోడకు ఆనుకుంటూ గోడనిర్మాణం చేస్తున్నారు. రాను రాను నా ఇంటిఫిల్లర్ పైన్నే గోడ కట్టడానికి సహసం చేస్తున్నాడని ఆరోపిస్తోంది.. కనుక వెంటనే అధికారులు గ్రామ పంచాయితీ లేదా మున్సిపాలిటీ నామ్స్ ప్రకారం ఎవరికి ఇబ్బంది లేకుండా చట్ట పరమైన చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలి అని గజ్జి సునీత కోరుకుంటోంది"



తొలి సమయం ePaper.tholisamayam.in Tholisamayam.in
05 Aug 2025 - Page 1

40 శాతం తెలంగాణలోన జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### వాస్తు కోసం మా ఇంటి పిల్లర్ పై భలవంతంగా గోడ నిర్మాణం...

- కొత్త డాక్యుమెంట్లను దాచేస్తూ పాతకాలం నాటి పాత డాక్యు మెంటుతో పెద్దమనుషులను పక్కదోవ పట్టిస్తున్నాడు
- అధికారులారా మమ్ములను కాపాడండి

"తొలి సమయం / మహబూబాబాద్ /దంతాలపల్లి ఆగస్టు 4: నేషనల్ హై ప్రక్కన భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. గజం సుమారు 40,నుండి 50లక్షలు పలుకుతుంది. మేజర్ గ్రామపంచాయితీగా ఉన్న డోర్నకల్ నియోజకవర్గంలోని దంతాలపల్లి ఇప్పుడు మండలంగా ఏర్పాటు అయ్యింది,ఇప్పుడు భూములు లేదా ఇంటి నిర్మాణాలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. అయితే ఇక్కడ భూముల వివాదాల పై మున్సిపాలిటీ లేదా గ్రామపంచాయితీ నిబంధనలపై ప్రజలకు చైతన్యం కల్పించాలి,సమస్యలకు అభ్యంతరం లేని లీగల్ పరిష్కారం డాకుమెంట్స్ ఆధారంగా అధికారుల సమక్షంలో జరుగదానికి బదులు, పెద్ద మనుషుల తీర్మానం ప్రకారం నడుచుకుందాం అంటూ నన్ను

మిగితా 2లో



## అక్రమ ఎస్టీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడం లో
# విద్యార్థులదే కీలక బాధ్యత...

- కాకతీయ యూనివర్సిటీ లో ఏ ఎస్ యు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన విద్యార్థులు...



తొలి సమయం డెస్క్ హైదరాబాద్ నవంబర్ 28: అక్రమ ఎస్టీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడంలో విద్యార్థులే కీలక బాధ్యత వహించాలి అని కాకతీయ యూనివర్సిటీ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు

ఏ ఎస్ యు తెలంగాణ అధ్యక్షులు కొప్పుల రవి అధ్యక్షతనకు జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఆదివాసి జాక్ సమన్వయ కార్యదర్శి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ఎస్టీలను తొలగించడం కోసం రాష్ట్ర మొత్తంగా ఉద్యమ కమిటీ నిర్మాణాలు ఏర్పడాలని పిలుపునిచ్చారు ఈ పిలుపులో భాగంగా నిర్మాణ కమిటీలు వేశారు నిర్మాణ ఇన్చార్జీలు ఇలా ఉన్నాయి... విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్ కోర్ని బెల్లి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాల ఇన్చార్జిలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం సతీష్ ఏ ఎస్ యు సీనియర్ నాయకులు అడ్వకేట్ వాసం ఆనంద్ ఉమ్మడి కరీంనగర్ ములుగు జిల్లాల ఇన్చార్జి లు రాష్ట్ర కార్యదర్శి గౌరబోయిన ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శి సిద్దబోయిన కార్తీక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబ్బకట్ల శ్రీకాంత్ మహబూబ్నగర్ (నల్లమల) ఇన్చార్జ్ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఇంటర్నేషనల్ రియల్ హీరో కోర్స ప్రసాద్

**యూనివర్సిటీ లా ఇన్చార్జ్ లు**

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేం అరుణ్ ఇన్చార్జులుగా నియమించడం జరిగింది జనవరి 10 లోపు జిల్లా కమిటీలు డివిజన్ కమిటీలు మండల కమిటీలు యూనివర్సిటీ కమిటీలు ఎస్ఎంఎస్ హాస్టల్లో కమిటీలు నిర్మాణం చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణఆదివాసివిద్యార్థి సంఘం రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులు వాసనానంద్‌లు పాల్గొన్నారు



2లో

# హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్ అభివృద్ధి

- కిషన్ రెడ్డి

- హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడి
- నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని వెల్లడి




## హైదరాబాద్‌లో మరోసారి రికార్డు ధర...
# కోకాపేటలో ఎకరం రూ.150 కోట్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివారులోని కోకాపేటలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా జరిగిన వేలంలో ఎకరం భూమి ఏకంగా రూ.150 కోట్లకు పైగా పలికింది. గండిపేట మండలం పరిధిలోని కోకాపేటలో ఇటీవల భూముల ధరలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కోకాపేట నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం భూమి ధర రూ.151.25 కోట్లకు చేరింది. నియోపొలిస్‌లోనిప్లాట్ నెంబర్ 15, 16లలోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా రూ.1,353 కోట్ల ఆదాయం లభించింది. గతంలో ప్లాట్ నెంబర్ 17, 18లను వేలం వేయగా ఎకరం రూ.137.25 కోట్లు పలికింది. అంతకుముందు టీజీఐఐసీ భూముల్లో ఎకరా ధర రూ.177 కోట్లుగా నమోదైన విషయం విదితమే.

# డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్- రెండు రోజులు ఇండియాలోనే! కీలక ఒప్పందాలు జరిగే అవకాశం

- పుతిన్ భారత్ పర్యటన ఖరారు
- వచ్చే నెలలో హస్తినకు రష్యా అధ్యక్షుడు





# ఈ దశలో స్టే విధించలేం : పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు

- పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరణ
- ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమన్న న్యాయస్థానం

# కేసీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తున్నారు

- మహేశ్ కుమార్ గౌడ్

- కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకున్నారని ఆరోపణ
- ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని విమర్శ
- విద్యార్థుల త్యాగాల వల్ల తెలంగాణ వచ్చిందన్న మహేశ్ కుమార్ గౌడ్





# గాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు?'

- పార్లమెంట్‌లో చర్చకు రాహుల్ డిమాండ్
- గాలి కాలుష్యంపై పార్లమెంట్‌లో చర్చించాలని రాహుల్ గాంధీ డిమాండ్

**ఢిల్లీ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నెలకొన్న గాలి కాలుష్యంపై చర్చించాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గాలి కాలుష్యంపై కేంద్రానికి ఎలాంటి అప్రమత్తత, ప్రణాళిక, జవాబుదారీతనం లేదని ఆరోపించారు. ఇలాంటి హెల్త్ ఎమర్జెన్సీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. డిసెంబర్ 1న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొంత మంది తల్లులతో మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "నేను కలిసిన ప్రతీ తల్లీ ఒకటే మాట చెబుతోంది. మా పిల్లలు విషపూరిత గాలిని పీలుస్తూ పెరుగుతున్నారని బాధపడుతున్నారు. దీనిపై వారంతా అలసిపోయి భయపడుతున్నారు. పిల్లలు మన

మిగతా 2లో

దిన పత్రిక
తొలి సమయం
శనివారం 29 నవంబర్ 2025

అక్రమ పర్మిషన్స్ తో దౌర్జన్యంగా మా ఇంటి పిల్లర్ ను కట్ చేసి ఇష్టారాజ్యంగా మా ఇంటి పిల్లర్ పై గోడను నిర్మిస్తున్నాడని, జాయింట్ వాల్ ఉన్నదంటూ,సెటిల్ మెంట్ పేరున బలవంతంగా వ్యక్తిగత మంది మార్బాలంతో బయభ్రాంతులకు గురిచేస్తూ ఇంటిపైకి ఎక్కి పిల్లర్ కట్ చేసాడని.బాధితురాలు పోలీస్ కంప్లైంట్ ఆశ్రయించింది,సకాలంలో పోలీస్ లు స్పందించక పోగా ఎస్పీని సంబంధిత పై అధికారులను ఆశ్రయించింది. ఎట్టకేలకు ఇంటి జాగకు సంబంధించిన తప్పుడు హద్దుల తో గ్రామ కార్యదర్శి అక్రమ పెర్మిషన్ ఇచ్చాడు అని తేలింది, సమాలోచన చేసిన పెద్దమనుషులు జాయింట్ వాల్ లేకుండానే ఎవరి జగలో స్థలం లో వాళ్ళు కట్టుకోవాలి, ఒకరి ఇంటిపై ఇంకొకరు సంబంధం లేకుండా కట్టుకోవాలి అని పరిష్కారం చేసిన విషయం విదితమే...

# అడ్డగోలు అక్రమ పెర్మిషన్స్ ఇచ్చిన కార్యదర్శి పై

# న్యాయపోరాటం చేస్తున్న గజ్జి సునీత..



- జాయింట్ వాల్ పెర్మిషన్ ఉన్నది అంటూ ఫేక్ పెర్మిషన్ ను గ్రామ పంచాయితీ లో పొందుపరిచిన గ్రామ కార్యదర్శి...
- జాయింట్ వాల్ ఉన్నాక ఎందుకు నా పిల్లర్ పై కట్టలేదు, భవిష్యత్తులో నాకు మోసం చేయడానికి ఈ మోసానికి పాల్పడ్డారు అంటూ ఆరోపణలు చేస్తున్న బాధితురాలు
- ఫేక్ పెర్మిషన్ ఇచ్చాడంటూ ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్న బాధితురాలు..
- పంచాయితీ కోర్టు పరిధి లో ఉన్నది. మాకు సంబంధం లేదంటున్న పోలీస్ లు
- జిల్లా ఎస్పీ ని ఆశ్రయించిన బాధితురాలు.



తొలి సమయం
ePaper.tholisamayam.in
Tholisamayam.in
05 Aug 2025 - Page 2

వాస్తు కోసం మా ఇంటి పిల్లర్ పై భలవంతంగా గోడ నిర్మాణం...



తొలి సమయం
ePaper.tholisamayam.in
Tholisamayam.in
05 Aug 2025 - Page 1

వాస్తు కోసం మా ఇంటి పిల్లర్ పై భలవంతంగా గోడ నిర్మాణం...





**తొలి సమయం, మహబూబాబాద్/ దంతాలపల్లి నవంబర్ 28 :** బాధితురాలు గజ్జి సునీత వివరాల ప్రకారం : జాయింట్ వాల్ పెర్మిషన్ లేదని పెద్ద మనుషులు గతంలో తీర్మానం చేసి ఒక అగ్రిమెంట్ కాయితాన్ని ఇచ్చారు. ఆ అగ్రిమెంట్ ప్రకారం నా ఇంటి ప్రక్కన కాళీ ఇంటి స్థలాన్ని విక్రయించిన సాధు సంపత్ అనే వ్యక్తి తన ఇంటి జాగలోనే కట్టుకోవాలని,తీర్మానం చేసారు, అదేవిదంగా అతను రెండు అంతస్తుల ఇంటి నిర్మాణాన్ని కట్టాడు, అయితే అగ్రిమెంట్ కాగితం ఆదారంగా గ్రామ కార్యదర్శి సమాచారాన్ని పంచాయితీ కార్యాలయం లో పొందు పరుచడానికి బదులు,పెద్దమనుషుల కాగితాన్ని లెక్క చేయకుండా జాయింట్ వాల్ ఉన్నాదని,విక్రయదారుల అనుమతి లేకుండా తిరిగి హద్దులను సరిచేసి రహస్యంగా గ్రామ పంచాయితీ లో పొందు పరిచాడు,ఆర్టీఐ సమాచారం ద్వారా కోర్టుకు కెక్కింది, సాదుసంపత్ అక్రమ దస్తావేజు కారణంగా అతని ఇంటి నిర్మాణం పై ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చింది. కాని పోలీస్ లు కోర్టు వివాదం లో పోలీస్ లు జోక్యం చేసు కోవడం కుదరదు అన్నారు, దాంతో బాధితురాలు అడ్వొకెట్ సలహాతో ఎస్పీ ని ఆశ్రయించింది....

**వివాదానికి కారణం అయిన గ్రామ కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...**

మొదట తప్పుడు పెర్మిషన్ ఇచ్చాడు, తప్పును సరి దిద్దుకోలేదు, తిరిగి పెద్దమనుషుల అగ్రిమెంట్ ఒప్పుకున్నట్లు నటించి తిరిగి జాయింట్ ఉన్నదని ఫేక్ సమాచారాన్ని గ్రామ పంచాయితీ ఫైల్ లో దాచాడు, చీటింగ్ చేసాడు కాని జాయింట్ వాల్ ప్రకారంగా నా ఇంటి పిల్లర్ పై గోడను కట్టించలేదు.దీర్ఘకాలిక కుట్ర లోభాగంగా..భవిష్యత్తు లో ఈ ఫేక్ డాక్యుమెంట్ ఆదారంగా కొన్నేళ్ల తర్వాత నాకు మోసం చేయడానికి సాదు సంపత్ పన్నిన పన్నాగానికి కార్యదర్శి గా తన పరుదులు అతిక్రమించాడు, కనుక సాదు సంపత్ మరియు ఫేక్ డాక్యుమెంట్ తో చీటింగ్ పాల్పడిన గ్రామ కార్యదర్శి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని గజ్జి సునీత కోరుకుంటోంది, అధికారులు వెంటనే స్పందించి వివా దానికి తెరధించి కార్యదర్శి పై శాకాపరమైన చర్యలు తీసుకోవాలి

# చేతులెత్తేసిన మావోయిస్టులు.

జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో హిడ్మా సహా ఆరుగురు మావోయిస్టులు మరణించారని ఆ లేఖలో పేర్కొన్నారు.

**దండకారణ్య బంద్‌కు పిలుపు :** ఈ నెల 19న అదే ప్రాంతంలో సురేశ్, శంకర్ సహా ఏడుగురిని పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపారని ఆరోపించారు. అప్పుడే దేవ్‌జీ సహా మరో 50 మందిని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. బూటకపు ఎన్‌కౌంటర్లకు నిరసనగా ఈ నెల 30న ఛత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సెప్టెంబరు 21న కోసాదాదా, రాజుదాదాలనూ బూటకపు ఎన్‌కౌంటర్‌లో హతమార్చినట్లు వారు ఆరోపించారు. గిరిజన ప్రజల రాజ్యాంగ హక్కులను విస్మరిస్తూ దండకారణ్యం మొత్తం ప్రస్తుతం సైనిక కంటోన్మెంట్‌గా రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. కార్పొరేట్ గనుల కోసం లక్షల చెట్లను ఇష్టారితీన నరికి వేస్తున్నారని, అభయారణ్యాల పేరుతో స్థానిక ప్రజలను నిర్వాసితులను చేయడానికి తాఖీదులు జారీ చేస్తున్నారని మండిపడ్డారు.

# హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్ అభివృద్ధి: కిషన్ రెడ్డి

**హైదరాబాద్ :** హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీతో పోటీ పడే విధంగా ఇక్కడి స్టేషన్‌ల నిర్మాణాలు ఉంటాయని ఆయన అన్నారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2026 ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతుందని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లను నగరంలో ఆపుతామని తెలిపారు.

# కేసీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తున్నారు: మహేశ్ కుమార్ గౌడ్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉద్యమం సమయంలో కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు దీక్షా దీవస్ పేరుతో మరోసారి సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని ఆయన విమర్శించారు. మూడు రోజులకే దీక్షను ముగించి కేసీఆర్ పలాయనం చిత్తగించారని, దీంతో విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల నిరసనల కారణంగానే కేసీఆర్ తన దీక్షను కొనసాగించారని ఆయన వివరించారు. కేవలం కేసీఆర్ వల్లే తెలంగాణ రాలేదని, విద్యార్థుల ఆందోళనలు, కాంగ్రెస్ పార్టీ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పేదలు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీలు ఎంతోమంది ఆత్మార్పణం చేసుకున్నారని ఆయన అన్నారు. వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వస్తే, కేసీఆర్ కుటుంబం మాత్రం పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# గాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు?'

ముందే ఇబ్బందులకు గురవతున్నారు. అయినా ప్రధాని మోదీ ఎలా నిశబ్దంగా ఉండగలుగుతున్నారు? అసలు ప్రభుత్వం ఎందుకు అప్రమత్త, ప్రణాళిక, జవాబుదారీతనం చూపించడం లేదు? తక్షణమే గాలి కాలుష్యంపై సమగ్రంగా పార్లమెంట్‌లో చర్చించాలి. ఈ హెల్త్ ఎమర్జెన్సీని కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. మన పిల్లలకు ఎలాంటి సాకులు, అడ్డంకులు లేకుండా స్వచ్ఛమైన గాలి అందించాలి. ప్రతి ఒక్కరు గాలి కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. దిల్లీలో ఉంటున్న నిరుపేద వ్యక్తి నుంచి ధనికుల వరకు అందరూ దీని బారిన పడుతున్నారు. నేను కూడా మీరు పీల్చే గాలినే పీలుస్తున్నాను. నా మేనకోడలు, మేనల్లుడు కూడా ఇదే గాలిని పీలుస్తూ పెరిగారు. దీని నుంచి మీరు తప్పించుకునేందుకు మరో మార్గం లేదు. దిల్లీలో కాలుష్యానికి దాని వల్ల ప్రయోజనం పొందే వారు ఉండడమే కారణం. సరిగ్గా చెప్పాలంటే వారు మీకంటే చాలా శక్తమంతమైనవారు. ఈ శక్తితో రాజకీయాలను ప్రభావితం చేస్తారు. దిల్లీలో కాలుష్యానికి 500 నుంచి 1000 పరిశ్రమలు కారణం అనుకుంటే వారందరికి రాజకీయ శక్తి అండగా ఉంది. అదే సాధారణ ప్రజలు వీటిని పట్టించుకోలేరు అదే సమస్య."

**– రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత**

గాలి కాలుష్యం కారణంగా దేశంలో ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు రోజూ 500 మంది మరణిస్తున్నారని రాహుల్ గాంధీతో సమావేశం సందర్భంగా ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఇంకా దీనిని హెల్త్ ఎమెర్జెన్సీగా భావించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఇంత జరుగుతున్నా ఇప్పటికీ కనీసం హెల్త్ అడ్వైజరీ కూడా కేంద్రం జారీ చేయలేదని మరో మహిళ ఆరోపించారు. ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే వచ్చే 10 ఏళ్లలో ఇదో పెద్ద బాంబులా మారుతుందని అన్నారు.

మరోవైపు పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నవంబర్ 30న సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. 10 జన్‌పథ్‌లో ఉన్న సోనియా గాంధీ నివాసంలో ఈ సమావేశం జరగనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శీతాకాల సమావేశాల వరకు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు.

# కారు ఫ్యాన్సీ నంబర్ కోసం రూ.1.17 కోట్లు

## - దేశంలోనే అత్యంత ఖరీదైన రిజిస్ట్రేషన్

మార్కెట్లో ఫ్యాన్సీ నంబర్లకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఖరీదైన కార్లు, బైకులకు తోడు ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ ఉంటే ఆ కిక్కే వేరంటారు వాహన ప్రియులు. తమ వెహికల్ నంబర్ ప్రత్యేకంగా ఉండాలని కోరుకుంటారు. అందుకోసం ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడరు. తాజాగా హరియాణాకు చెందిన ఓ వ్యాపారవేత్త కూడా ఇలానే చేశారు. వీవీఐపీ ఫ్యాన్సీ నంబర్ కోసం ఏకంగా రూ.1.17 కోట్లు వెచ్చించాడు. దీంతో దేశంలోనే అత్యంత ఖరీదైన కారు రిజిస్ట్రేషన్ నంబర్ గా నిలిచింది. చరఖీ దాదరీనవంబర్ 26న చరఖీ దాదరీ జిల్లాలో బద్రా సబ్ డివిజన్‌లో "%ఎ=-88-దీ%-8888" అనే ఫ్యాన్సీ నంబర్ కోసం వేలం నిర్వహించారు. ఆ నంబర్‌ను పొందడానికి ఓ వ్యాపారవేత్త రూ. 1.17 కోట్ల భారీ బిడ్ వేశారు. ఈ బిడ్ కోసం రూ. 1,000 పార్టిసిపేషన్ ఫీజు , రూ. 10,000 సెక్యూరిటీ డిపాజిట్ జమ చేశారు.

'నాకు ఆ నంబర్ నచ్చి వెళ్లిపోయాను': వ్యాపారవేత్త

కారు నంబర్ కోసం భారీగా ఖర్చు పెడతానని ఊహించలేదని ఆ వ్యాపారవేత్త పేర్కొన్నారు. 'ఫ్యాన్సీ నంబర్‌కు రిజర్వ్ ధర లేదా బేస్ ధర రూ. 50,000. నేను ఇంత దూరం వెళ్లి అత్యధిక మొత్తం రూ. 1.17 కోట్లకు బిడ్డింగ్ చేస్తానని ఊహించలేదు. నా మనసులో ఇంతే ఖర్చు పెట్టాలనేది ఏమీ లేదు. నాకు ఆ నంబర్ నచ్చి వెళ్లిపోయా. అయితే దానిని ఏ వాహనానికి ఉపయోగించాలో నేను ఇంకా నిర్ణయించుకోలేదు' అని వ్యాపారవేత్త అన్నారు. ఈ ఫ్యాన్సీ నంబర్‌ను దక్కించుకున్న బిడ్డర్ పేరును గోప్యంగా ఉంచినట్లు రవాణా కార్యాలయం ఎస్‌డీఎం ఆశిశ్ సంగ్వాన్ పేర్కొన్నారు. 'నంబర్ ప్లేట్లను fancy.parivahan.gov.in అనే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వేలం వేస్తారు. ప్రతి శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం ఉదయం 9 గంటల వరకు తమకు నచ్చిన నంబర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ తర్వాత వచ్చే బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో బిడ్డింగ్ నిర్వహిస్తారు. అదే రోజు ఫలితాలు తెలిసిపోతాయి. అత్యధిక బిడ్డర్‌కు నంబర్ ను ఇస్తారు. రుసుము చెల్లించిన తర్వాత యజమాని ప్రధాన కార్యాలయం నుంచి అధికార లేఖను అందుకుంటారు. ఆ తర్వాత మాత్రమే వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. పత్రాలు వచ్చిన తర్వాత మాత్రమే వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది' అని ఆశిశ్ తెలిపారు.

# డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్- రెండు రోజులు ఇండియాలోనే! కీలక ఒప్పందాలు జరిగే అవకాశం

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారు అయ్యింది. డిసెంబర్ 4,5 తేదీల్లో పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ 23వ ఇండియా-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. పుతిన్ భారత పర్యటన రెండు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని ఎంఈఏ పేర్కొంది. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తోన్న సమయంలో పుతిన్ రాక ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన మన దేశంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మోదీ-పుతిన్ ద్వైపాక్షికంగా భేటీ కానున్నారు. ఆయన గౌరవార్థం భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. పుతిన్ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రష్యా ఆర్థిక వ్యవస్థకు భవన నిర్మాణం, ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, జౌళి రంగాల్లో నిపుణుల కొరత ఏర్పడింది. ఈ క్రమంలో 70వేల మందికి పైగా భారతీయ కార్మికులు, నిపుణులకు రష్యాలో ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. "రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఇరుదేశాలకు ముఖ్యమైంది. రష్యా- భారత్ సంబంధాలపై కీలకమైన వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు రాజకీయ, వాణిజ్య, శాస్త్రసాంకేతిక, సాంస్కృతిక రంగాల అభివృద్ధిపై సమగ్రంపై చర్చించనున్నారు. ఇంకా వీటితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపైన చర్చించనున్నారు.

# ఈ దశలో స్టే విధించలేం : పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు

పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం పేర్కొంది. పంచాయతీ ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 46ను సవాల్ చేస్తూ అత్యంత వెనుకబడిన కుల సంఘాలు పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పంచాయతీరాజ్ చట్టంలోని 285 ప్రకారం రిజర్వేషన్లు కల్పించారని బీసీలలో ఉన్న ఏబీసీడీ గ్రూపుల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించ లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది సుదర్శన్ కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ వారం క్రితం ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చిందని దాని ఆధారంగానే రిజర్వేషన్లు కేటాయిస్తూ జీఓ విడుదల చేశారన్నారు. కానీ నివేదికలో ఏముందో బయటపెట్టడం లేదని వాదించారు. బీసీలలో కులాల జనాభా ఎంత అనే విషయం బయటికి రాలేదని ప్రభుత్వం దేన్ని ఆధారంగా చేసుకొని జీఓ విడుదల చేసిందనే విషయం తెలియాల్సి ఉందన్నారు. బీసీలలో వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించకపోవడం వల్ల అత్యంత వెనుకబడిన కులాలు రాజకీయంగా నష్టపోతున్నాయన్నారు. ఎన్నికలపై స్టే విధించారని సుదర్శన్ కోరారు. ఈ దశంలో జోక్యం చేసుకున్న సీజే ధర్మాసనం పంచాయతీ రాజ్ చట్టంలోని 285ఏ ను సవరించిన తర్వాత 2019లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి కదా అని పిటిషనర్ న్యాయవాదిని ప్రశ్నించింది. అప్పుడు లేని బీసీ రిజర్వేషన్ల సమస్య ఇప్పుడు ఎందుకు తలెత్తిందని ప్రశ్నించింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ ప్రారంమభమైనందును జోక్యం చేసుకోలేమని హైకోర్టు పేర్కొంది.: బీసీ రిజర్వేషన్ల అంశానికి సంబంధించి 6 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు రిప్లై కౌంటర్ దాఖలు చేయడానికి పిటిషనర్‌కు 2 వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు పురపాలక సంఘాల ఎన్నికలు కూడా జరగనున్నాయ పిటిషనర్ న్యాయవాది కోరారు.

## ఆంజనేయ గుడికి ముస్లిం భక్తుడి విరాళం



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 28:** మహబూబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు బేతోలు గ్రామంలోని అభయ ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు బేతోలు గ్రామానికి చెందిన ముస్లిం భక్తుడు సీనియర్ సుతారి మేస్త్రి షేక్ యూసుఫ్ రూ.16.100 విరాళంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు. నిండునూరేళ్ల ఆయుష్షుతో ఉండాలని స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అయ్యప్ప స్వాములు ఆంజనేయ కమిటీ సభ్యులు. శ్యాంసుందర్ శర్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి



**తొలి సమయం మరిపెడ నవంబర్ 28:** మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాల్ బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ, మీడియా అనేది ప్రజలకి, ప్రభుత్వానికి మధ్య వారధి. జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రత కూడా సమాజానికి చాలా ముఖ్యం. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, విశ్రాంతి తీసుకోవాలని,చింత వెంకన్న, త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,తగు సూచనలు తెలిపారు, వారి వెంట, మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ ,రేఖ లలిత వెంకటేశ్వర్లు, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్, మాచర్ల స్రవంతి (లేటు) భద్రయ్య, కొచ్చర్ల కరీం ,జినక శ్రీరాములు, అనిల్,చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## చెకుముఖిలో ప్రతిభ సాధించిన శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల.



**తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 28** శ్రీరంగాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఈరోజు వనపర్తి జిల్లా స్థాయి సైన్స్ చేకూముఖి పోటీలలో శ్రీరంగాపూర్ మండలంకు చెందిన గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలుఇంగ్లీష్ మీడియం విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థినిలు 1)వైష్ణవి 8తరగతి క్లాస్ 2) శ్రీనిది 9తరగతి క్లాస్,3) హేమలత 10తరగతి క్లాస్ ఈ ముగ్గరు విద్యార్థిలను శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల హెడమాస్టర్ మెతుకు వెంకటేష్ సార్ అభినందనలు తెలియచేసారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి కుమారుడు నవనీత్ రెడ్డి





**తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 28** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి గారి కుమారుడు తుడి నవణీత్ రెడ్డి గారు శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ రంగనాయక స్వామి దర్శించుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య ముదిరాజ్ శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సోప్పరి రమేష్ శ్రీరంగాపూర్ మండలం మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడు మండల మాజీ వార్డ్ మెంబర్ ఆంజనేయులు మండల కాంగ్రెస్ నాయకులు టైలర్అంజి,పసుల రాజావర్ధన్,సురేష్,శ్రీరాములు పరుశరామ్,మూర్తి,బిసన్న, రాఘవేంద్ర,లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తిపాయిపల్లి. చిన్న గుమ్మడం కుమ్మర శాలివాహన నూతన కమిటీలు ఏకగ్రీవం ఎన్నిక

**తొలి సమయం పెబ్బేరు నవంబర్ 28** పెబ్బేరు సూర్య న్యూస్తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు. ప్రధాన కార్యదర్శి దయానందగారి. పిలుపుమేరకు పెబ్బేరు. మండలం. తిప్పాయపల్లి. చిన్న గుమ్మడం. గ్రామలలో పెబ్బేరు మండల శాలివాహన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తిప్పాయపల్లి. చిన్న గుమ్మడం గ్రామల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. తిప్పాయపల్లి. నూతన శాలివాహన సంగం. గౌరవ అధ్యక్షులు. ఏ .లక్ష్మన్న గ్రామ అధ్యక్షుడిగా. ఏ. బాలరాజు. ఉపాధ్యక్షులుగా. కాశన్న.. ప్రధాన కార్యదర్శిగా. ఏ. రామకృష్ణ. కోశాధికారిగా. ఏ శ్రీనివాసులు. సోషల్ మీడియా ఇన్చార్జి. గోపాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్న గుమ్మడం. నూతన గౌరవ అధ్యక్షుడు. బి వెంకటయ్య. అధ్యక్షుడు. బి. బాలస్వామి. ఉపాధ్యక్షుడు. రాముడు. ప్రధాన కార్యదర్శి. బి . నాగరాజు. కోశాధికారి. బి.రాజు. సోషల్ మీడియా. మహేష్. ఏకగ్రీవంగా అనుకున్నారు. వారు మాట్లాడుతూ. కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్న కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీఏలో కలిపేవరకు మనమందరం కలిసి పోరాటం చేద్దాం. రాజకీయాలలో సర్పంచు. ఎంపీటీసీలకు పోటీ చేసి గెలిసి. మన కుమ్మర ఐక్యతతొ . ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్దాం కుమ్మర్లు ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. పెబ్బేరు మండల శాలివాహన కమిటీ గౌరవ సలహాదారులు సూర్యవంశం పరుశరాముడు. మండల కమిటీ అధ్యక్షుడు. సూర్యవంశం. హర్షవర్ధన్. పెబ్బేరు యూత్ అధ్యక్షుడు సూర్యవంశం సురేష్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం. నాగన్న. మండల ప్రచార కార్యదర్శి సూర్యవంశం ధర్మతేజ. రాముడు. కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు





# రైతు రాజ్యం అంటే ఇదేనా.





### కొనుగోలు కేంద్రాలు, అధికారులు ఏకం...
### రైతులకు పంగనామం
### నిబంధనలకు విరుద్ధంగా
### తూకం చేస్తే గల్ల పట్టి అడగండి
### బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్
### డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

**తొలి సమయం పెబ్బేరు నవంబర్ 28** ప్రభుత్వ పెద్దలు రైతులను రాజులను చేస్తామని చెబుతారు.. కాని ఆరుగాలం శ్రమించిన పంటను కొనకుండా ఎండలో కూర్చోబెట్టి వారిని ఇబ్బందులకుగురిచేస్తున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పెబ్బేరు మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో రైతుల కల్లాలను మరియు తూకాలను పరిశీలించి మాట్లాడారు. నెల రోజుల నుంచి రైతులు కొనుగోలు ంద్రంలోవడ్లను ఆరబోసుకుంటే కొనేదిక్కులేదనివాపోయారు. కొందరివి ఇన్ని రోజులకు తూకాలు అవుతుంటే రైతులను అమాయకులను చేసి 43, 42 కిలోలు తూకం చేస్తున్నారని, ఈ విషయమై సివిల్ సప్లయ్ డీఎంను విచారించగా 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం చేయాలని చెబుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సివిల్ సప్లయ్ అధికారులు, మిల్లర్లు ప్రజాప్రతినిధులు రైతులను నిండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రోజూ ఏసీ కార్లల్లో తిరుగుతున్నారు.. ఎండలో కష్టపడుతున్న రైతులను మాత్రం గాలికొదిలేశారని, పీఏసీఎస్ ఛైర్మన్ ఇక్కడికి వచ్చి గల్ల పట్టి ఎక్కువ తూకం ఎందుకు వేస్తున్నారని అడగాల్సింది పోయి ఏదీ పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఇక్కడ లారీల సమస్య కూడా ఉందని, ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పద్ధతిలో లారీలు పంపిణీ చేయడం కోసం అనుమతి పొందిన వ్యక్తులతో నిజంగా లారీలు ఉంటే ఎందుకు ధాన్యం త్వరగా తరలించడం లేదని ప్రశ్నించారు. కేవలం తమకు ఉన్న పలుకుబడితో పైరవీలు చేసి ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పొందడం వల్ల నేడు ఈపరిస్థితిఉత్పన్నమవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు మేల్కొని త్వరగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్,దేవర శివ, వడ్డె రాజు, రమేష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బి జె పి సర్పంచ్ అభ్యర్థులు గెలవడం ఖాయం

### వల్లభు వెంకటేశ్వర్లు
### బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు

తొలి సమయం దంతాలపల్లి నవంబర్ 28:దంతాలపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మానుకోట జిల్లా అధ్యక్షులు వలపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో జిల్లాలోని ఎక్కువ శాతం సర్పంచ్ అభ్యర్థులు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయం అన్నారు. గ్రామాలలోని ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కావాలంటే భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. నేరుగా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు నిధులు ఇస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని



బలపరచాలని కోరారు. 14, 15 ఫైనాన్స్ పూర్తిస్థాయిలో కేంద్రం నుండి గ్రామపంచాయతీలకు ఇస్తుందన్న విషయాన్ని గ్రామ ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం తోనే సాధ్యం అన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చీకటి మహేష్ గౌడ్ గెలవడం ఖాయం అన్నారు. దంతాలపల్లి గ్రామపంచాయతీ పై కాషాయ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకటి మహేష్ గౌడ్ గడ్డం అశోక్ కుమార్, దంతాలపల్లి మండల అధ్యక్షులు గుండ గాని భరత్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, డిస్టిక్ కౌన్సిల్ సభ్యురాలు సార్ రెడ్డి రాని రెడ్డి, నియోజకవర్గ నాయకులు దాసరి మురళి, కారు పోతుల ఉప్పలయ్య, ప్రవీణ్, సత్యనారాయణ, భీష్మ ,సందీప్ ప్రేమ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులు అందచేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 28హైదరాబాద్ కాటదన్ కు చెందిన మహేష్, యూసఫ్ గూడకు చెందిన శశిధర్ రెడ్డి, బోరబండ కు చెందిన మహమ్మద్ మెహెర్నిస్సా అనారోగ్య కారణంగా ఆసుపత్రి కి అయిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకోగా మహేష్ కు60,000/- రూపాయల చెక్కును, శశిధర్ రెడ్డి కి 36,000/- రూపాయల చెక్కును,మహమ్మద్ మెహెర్నిస్సా కు 64,000/- రూపాయల చెక్కును మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అని తెలియచేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి గారికి, చిన్నారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శరీర దానంతో గొప్ప సందేశం ఇచ్చారు చీర్ల రాంచందర్



తొలి సమయం, వనపర్తి నవంబర్ 28పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు వనపర్తి టౌన్ బస్వాన గడ్డకు చెందిన రైల్వే శాఖలో రిటైర్డ్ అయిన చీర్ల రాంచందర్ గారు ఆనారోగ్యముతో మరణించారు. వారి చివరి కోరిక నా బాడీని మెడికల్ కాలేజ్ ఇవ్వాలన్నీ కోరారు. వారి కుమారుడు శ్రీధర్ మరియు కుటుంబ సభ్యులు చీర్ల రాంచందర్ గారి బాడీని మెడికల్ కాలేజీ అప్పజెప్పారు. వనపర్తి సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్చించారు. తన్న బాడీ ని మెడికల్ కాలేజీ అప్పజెప్పి గొప్ప సందేశాన్ని సమాజానికి ఇచ్చాడు. రాంచందర్ గారు అన్నారు. అన్నీ దానాల కన్నా శరీర భాగాలు దానం చేయడం గొప్ప విషయం అన్నీ కుటుంబ సభ్యులను శంకర్ గౌడ్ అభినందించారు. రాంచందర్ కుటుంబాన్ని సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట %వీజూ%. చంద్రశేఖర్ , జిహెచ్ఎం. గణేష్ కుమార్ , గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్ ,శ్రీధర్, భాస్కర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నవనీత్ రెడ్డిని సన్మానించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోపరి రమేష్



**తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 28** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి గారి కుమారుడు తుడి నవణీత్ రెడ్డిగారినిమర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి: సోప్పరి రమేష్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

## తిపాయిపల్లి. చిన్న గుమ్మడం కుమ్మర శాలివాహన నూతన కమిటీలు ఏకగ్రీవం ఎన్నిక





**తొలి సమయం పెబ్బేరు నవంబర్ 28**తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు. ప్రధాన కార్యదర్శి దయానందగారి.పిలుపుమేరకుపెబ్బేరు.మండలం.తిప్పాయపల్లి. చిన్న గుమ్మడం. గ్రామలలో పెబ్బేరు మండల శాలివాహన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తిప్పాయపల్లి. చిన్న గుమ్మడం గ్రామల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. తిప్పాయపల్లి.నూతన శాలివాహన సంగం. గౌరవ అధ్యక్షులు. ఏ .లక్ష్మన్న గ్రామ అధ్యక్షుడిగా. ఏ.బాలరాజు. ఉపాధ్యక్షులుగా. కాశన్న.. ప్రధాన కార్యదర్శిగా. ఏ.రామకృష్ణ. కోశాధికారిగా. ఏ శ్రీనివాసులు.సోషల్ మీడియా ఇన్చార్జి. గోపాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్న గుమ్మడం.నూతన గౌరవ అధ్యక్షుడు.బి వెంకటయ్య. అధ్యక్షుడు. బి. బాలస్వామి. ఉపాధ్యక్షుడు. రాముడు. ప్రధాన కార్యదర్శి. బి . నాగరాజు. కోశాధికారి. బి.రాజు. సోషల్ మీడియా. మహేష్. ఏకగ్రీవంగా అనుకున్నారు. వారు మాట్లాడుతూ. కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్న కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీఏలో కలిపేవరకు మనమందరం కలిసి పోరాటం చేద్దాం. రాజకీయాలలో సర్పంచు. ఎంపీటీసీలకు పోటీ చేసి గెలిసి.మన కుమ్మర ఐక్యతతొ . ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్దాం కుమ్మర్లు ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. పెబ్బేరు మండల శాలివాహన కమిటీ గౌరవ సలహాదారులు సూర్యవంశం పరుశరాముడు. మండల కమిటీ అధ్యక్షుడు. సూర్యవంశం. హర్షవర్ధన్. పెబ్బేరు యూత్ అధ్యక్షుడు సూర్యవంశం సురేష్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం.నాగన్న. మండల ప్రచార కార్యదర్శి సూర్యవంశం ధర్మతేజ. రాముడు. కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారుల

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**తొలి సమయం పెబ్బేరు నవంబర్ 28**అంటరానితనం,అస్పృశ్యలకు వ్యతిరేకంగా పోరాడి, అణచివేయబడ్డ వర్గాలకు చదువు చెప్పించిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగాపెబ్బేరు మండలం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ నందు జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీస్టేట్ ఈసీ మెంబర్ గణపురం కృష్ణ గారు, వనపర్తి జిల్లా అధ్యక్షులు గూడెం వెల్ల స్వామి పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎర్రం భరత్ పట్టణ అధ్యక్షులు తిమ్మన్న గారి అశోక్ సామ్రాట్, వనపర్తి జిల్లా %దీఎఖీ% కన్వీనర్ బదుగం కార్తీక్, గూడెం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పెద్ద వంగర మండల తహసిల్దార్




తొలి సమయం పెద్ద వంగర నవంబర్ 28మహబూబాబాద్ జిల్లా : పెద్దవంగర మండలం తహసిల్దార్ కార్యాలయంలో రైతు నుండి15 వేయిల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ తహసీల్దార్ మహేందర్. పడమటి తండ కు చెందిన రైతు కు గంట్లకుంట్ల శివారు లోమూడు ఎకరాల 9 గుంటల వ్యవసాయ భూమికి చెందిన రైతు చనిపోవడంతో కొడుకు పేరు మీదికి వారసత్వ పట్టా పేరు మార్చేందుకు మీసేవ లో అప్లై చేయగా ముటేషన్ కోసం పెద్దవంగర తహసిల్దార్ కార్యాలయం వెళ్లగా తాసిల్దార్ 20,000 డిమాండ్ చేయగా వారసత్వ పట్టకు మీకెందుకు డబ్బులు ఇవ్వాలని ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఈరోజు 15,000 వేల రూపాయలు ఇస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టు కు తరలించిన ఏసీబీ అధికారులు.

# సాఫ్ట్ + స్మార్ట్= లివింగ్ లైఫ్



పట్ట. హరి ప్రసాద్, కంటెంట్ రైటర్
8790 84 3009

సమాజంలో మనిషి జీవితం... ఆలోచన మారుతున్నది మనిషి మారుతున్నాడు. జనరేషన్ అంటూ తేడాలు చూసుకుంటూ ముందుకు సాగుతుండు. జనరేషన్ ల్లో స్పష్టమైన తేడాలు కనిపిస్తున్నాయి. కష్టపడితే ఫలితం వస్తుందన్న ధోరణి లో మార్పు వచ్చేసింది. డిజిటల్ యుగంలో డేరింగ్ స్టెప్ కు ప్రాధాన్యత పెరుగుతోంది. ప్రశాంతతకు విలువ పెరుగుతోంది. కష్టపడి సాధించడాన్ని పక్కనపెట్టి మరో మార్గాన్ని తీసుకోవడం ప్రత్యక్షంగా చూస్తున్నాం.. అదే స్మార్ట్, సాఫ్ట్ లైఫ్. ఏదైనా సాధించాలంటే ఆరోగ్యం, మనశ్శాంతి ఇలాంటి అంశాలకు సంబంధం లేకుండా ప్లాన్ చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ జనరేషన్లో ఇదే ప్రత్యక్షంగా కనిపిస్తున్న మార్పు.

ప్రస్తుతం యువత సాఫ్ట్ జీవనానికి దగ్గరగా ఉన్నారు. కష్టపడే తత్వానికి మనిషి ఆరోగ్యంలో ఏమి కోల్పోతున్నామో క్లారిటీతో ఉన్నారు. ఇదే కొత్త జీవన శైలి అంటూ సాఫ్ట్ లైఫ్ అంటూ పలువురు నిపుణులు చూపిస్తున్నారు. సాఫ్ట్‌లైఫ్ అంటే ఇదేదో ఎంజాయ్ చేసే జీవితం కాదు... ఒక లగ్జరీ జీవితం కాదు.. అలసత్వం, సోమరితనం కాదు... ఇది మనసుకు శాంతి, జీవిత సమతుల్యతకు సంబంధించి ఒక కొత్త జీవన విధానం. ఉరుకులు, పరుగులతో కాకుండా నిదానంగా తనకు తాను కావాల్సినంత సమయాన్ని ఇచ్చుకోవటం, ఇష్టమైన వారితో ఎక్కువ, నాణ్యమైన సమయాన్ని గడపటం, మానసిక, శారీరక ఆరోగ్యంపై శ్రద్ధ వహించటం. జీవితంలో ఒక పనిపై కష్టపడకపోవడమో, భయపడి మానేయడమో కాదు.. మన ఆరోగ్యం, మనశ్శాంతిని దెబ్బతీసే పనులకు దూరంగా ఉండటం మాత్రమే....

కొత్త తరంలో వచ్చిన ఈ మార్పు బాగా కనిపిస్తుందని మానసిక వైద్య నిపుణులు గుర్తించారు. దీనికి రొటీన్ లైఫ్ లో నడిచే ప్రక్రియే కారణమని నిర్ధారించింద్రు. పనిలో ఒత్తిళ్ళు, విశ్రాంతి లేకుండా చేసే ఉద్యోగాలు, అధిక పని గంటలు, సరిపోయే జీతాలు లేకపోవటం, మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పడటం వంటి కారణాలుగా తేల్చింద్రు. ప్రపంచాన్ని భయపెట్టిన కరోనా మహమ్మారి.. మనిషి, ఆరోగ్యం, జీవితం, బంధాల విలువను తెలిసేలా చేసింది. ముఖ్యంగా "జీవితానికి ఏ గ్యారంటీ లేదు. అందులో ఉద్యోగం, పని అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే. వీటి కోసం ప్రశాంతతను తాకట్టు పెట్టుకుంటే జీవితానికి సరైన అర్థం ఇవ్వలేనట్లే...

ప్రస్తుత జనరేషన్ జీవితంలో ప్రశాంతతనే కోరుకున్నట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. యువత భావిస్తున్నదని కూడా అదే.. అంటూ మానసిక నిపుణులు చెబుతున్నారు. సాఫ్ట్‌లైఫ్ అనేది అంత ఈజీ కాదు.. దీనికి ఆర్థిక స్థిరత్వం, ఆర్థిక భద్రత చాలా ముఖ్యమని మేధావుల మాట. ఇది మన బ్యాంకు బ్యాలెన్స్, మన నెల జీతం, కుటుంబ పరిస్థితి మీద ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత మిలీనియల్స్, జెన్-జెడ్ యువతలో పెద్ద తేడా ఇక్కడే కనిపిస్తుంది. ఐటీ సెక్టార్ లో లక్షల జీతాలు అందుకుంటునన్నా.. కుటుంబ పరిస్థితి బాగాలేకపోవటమో, ఆర్థిక నియంత్రణ లేకపోవటమో, అప్పుల్లో కూరుకుపోవటమో.. వంటి కారణాలతో ఈ సాఫ్ట్‌లైఫ్‌ను పొందలేకపోతున్నారు.

సాఫ్ట్ లైఫ్ లో మన తీరు, అలవాట్లు, తీసుకునే నిర్ణయాలు ఇందులో కీలకం. అర్థవంతమైన సంబంధాలు, చిన్న చిన్న పొదుపులు, మనల్ని మనం కోల్పోకుండా చూసుకోవడం వంటివి భాగమవుతాయి. అయితే నిరుద్యోగం, ఖర్చులు పెరుగుతున్న ఈ కాలంలో భవిష్యత్ తరాలు ఈ సమతుల్య జీవనాన్ని ఎలా సాగిస్తాయన్నదే చూడాల్సి ఉంది. స్మార్ట్ ఫైనాన్షియల్ నిర్ణయాలు, స్మార్ట్ వర్క్, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ఈ మార్పునకు పునాదిగా చెప్పొచ్చు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### సమిష్టిగా పనిచేసి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

### మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా





**తొలిసమయం, కొత్తగూడెం, నవంబర్ 28 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి అత్యధిక స్థానాల్లో సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకోవాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి హోదాలో వనమా వెంకటేశ్వరరావు గ్రామస్థాయి ఎన్నికల అంశంపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ%జూ%, మండల అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
గ్రామ పంచాయతీ ఎన్నికలు ఏకపక్ష నిర్ణయాలతో అభ్యర్థులను నిర్ణయించరని, అందరి అభిప్రాయాల ద్వారా సెలెక్ట్ చేసుకోవాలని సూచించారు. విభేదాలు విడనాడి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. అలాగే అధిక సంఖ్యలో వార్డు సభ్యులు కూడా గెలిపించుకోవాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఖండించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకుపోతే అవి ఈ ఎన్నికల్లో ప్రభావాలు చూపుతాయన్నారు.
చివరి రక్తం బొట్టు ఉన్నంతవరకు వనమా కుటుంబం రాజకీయాల్లో ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో వనమా కుటుంబం ఉంటుందని, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు, కేటీఆర్ ల నాయకత్వంలో ముందుకు నడుస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. 5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గాన్ని సుందరవనంగా తీర్చిదిద్దామన్నారు. గ్రామ సర్పంచి పదవి నుంచి ఎమ్మెల్యే, మంత్రి పదవులు నిర్వహించిన తాను నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయగలిగామన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా సమావేశంలో మాజీ ఎంపీపీ లు భూక్య సోనా, బాదావత్ శాంతి, సరస్వతి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు కనగాల బాలకృష్ణ, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాష, మండల మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే వనపర్తిలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ !!









తొలి సమయం, వనపర్తి, నవంబర్ 28తెలంగాణ వస్తే జైత్రయాత్ర రాకుంటే శవయాత్ర అన్న కెసిఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ప్రకటన టిఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ వెల్లడి 2009 నవంబర్ 29న తెలంగాణ రాష్ట్రం ప్రకటించాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుడు కే చంద్రశేఖర్ రావు చేపట్టిన నిరాహార దీక్ష ను పురస్కరించుకొని డిసెంబర్ 29న వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా లో పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపుమేరకు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలోని టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు తెలంగాణ రాష్ట్ర అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలి రావాలని కోరుతూ వనపర్తి జిల్లా సమీపంలోని నాగవరం వనపర్తి పట్టణ మున్సిపాలిటీ లోని 5,18, 19, 20 వార్డులలో ఇతర వార్డులలో గ్రామాలలో పర్యటిస్తూ కార్యకర్తలను సమయుక్తం చేస్తూ ఈ దీక్ష దివాస్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరణ కోసం మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు చేపట్టిన నిరాహార దీక్ష వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. ప్రాణాలు చేతుల్లో పెట్టుకొని చివరకు కేసు చంద్రశేఖర రావు మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రం వస్తే జైత్రయాత్ర రాకుంటే నా శవయాత్ర నిర్వహించాలని పిలుపునివ్వడంతో కేంద్ర ప్రభుత్వం ఒక మెట్టు కిందికి దిగి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది అని పేర్కొన్నారు. నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆరోగ్యం రోజురోజుకు క్షీణించుకోవడంతో డిసెంబర్ 3న హైదరాబాద్ నిమ్స్ హాస్పత్రికి తరలించారని ఆయన ఆరోగ్యం క్షమించుకోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర కోట్ల మంది ప్రజలు తెలంగాణ అభిమానులు ధర్నాలు రాస్తారోకోలు , రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులతో సహా ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ఒకటై కెసిఆర్ కు మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తో పాటు మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలి రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఏకం చేయడంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ జహంగీర్, గంధం పరంజ్యోతి ,సూపర్ మురళి సాగర్, సోషల్ మీడియా కన్వీనర్ మాధవపల్లి సునీల్ వాల్మీకి, తిరుపతయ్య, గోర్ల బాలయ్య, ఉందే కోటి బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి అభయాస్తం ద్వారా 10,000 సహాయం.



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 28ఈరోజు గౌరవ ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి గారు అభయాసం ద్వారా నర్సింగపల్లిలో ప్రమాదవశాత్తు కాలు జారి పడిన బుడగ జంగం శ్రీరాములు గారికి సరైన వైద్యం అందించాలని తక్షణసాయంగా 10,000 ఇవ్వడం జరిగింది నర్సింగాపల్లి గ్రామానికి చెందినటువంటి బుడగ జంగం శ్రీరాములు మొన్న రాత్రి ప్రమాదవశాత్తు కిందపడిన విషయాన్ని స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురాం ఓబీసీ పట్టణ అధ్యక్షులు బి మన్యంకొండ ద్వారా విషయాన్ని గౌరవ ఎమ్మెల్యే గారికి దృష్టికి తీసుకపోగా ఈరోజు తక్షణసాయంగా పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఇస్తానని వారు చెప్పడం జరిగింది వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకాసి శేఖర్ రెడ్డి పి రాజు చంద్రశేఖర్ రెడ్డి మిర్యాల వెంకట్ రాములు బొప్పల రాములు విజయ్ యాదగిరి బుడ్డమాన్యం కురుమూర్తి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు

## శరీర దానంతో గొప్ప సందేశం ఇచ్చారు చీర్ల రాంచందర్



తొలి సమయం, వనపర్తి నవంబర్ 28పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు వనపర్తి టౌన్ బస్వాన గడ్డకు చెందిన రైల్వే శాఖలో రిటైర్డ్ అయిన చీర్ల రాంచందర్ గారు అనారోగ్యముతో మరణించారు. వారి చివరి కోరిక నా బాడీని మెడికల్ కాలేజ్ ఇవ్వాలన్నీ కోరారు. వారి కుమారుడు శ్రీధర్ మరియు కుటుంబ సభ్యులు చీర్ల రాంచందర్ గారి బాడీని మెడికల్ కాలేజీ అప్పజెప్పారు. వనపర్తి సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. తన్న బాడీ ని మెడికల్ కాలేజీ అప్పజెప్పి గొప్ప సందేశాన్ని సమాజానికి ఇచ్చాడు. రాంచందర్ గారు అన్నారు. అన్నీ దానాల కన్నా శరీర భాగాలు దానం చేయడం గొప్ప విషయం అన్నీ కుటుంబ సభ్యులను శంకర్ గౌడ్ అభినందించారు. రాంచందర్ కుటుంబాన్ని సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట %వీజూ%. చంద్రశేఖర్ , జిహెచ్ఎం. గణేష్ కుమార్ , గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్ ,శ్రీధర్, భాస్కర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వనపర్తి ముత్తూట్ ఫిన్ కార్ప్ కస్టమర్ కు గిఫ్టు అందజేత



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 28 ముత్తూట్ ఫిన్ కార్ప్ అందించే సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి -రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మల మహిళలు ఆర్థికంగా ఎదగాలని ,ముత్తూట్ ఫిన్ కార్ప్ లో అందించే సేవలను ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలనీ ముత్తూట్ ఫిన్ కార్ప్ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మల అన్నారు. గురువారం వనపర్తి పట్టణ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా అపోలో ఫార్మసీ పై ఉన్న ముత్తూట్ ఫిన్ కార్ప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మల కు బ్రాంచ్ మేనేజర్ నరసింహ బొకేతో స్వాగతం పలికారు. గత నెల అక్టోబర్ 15 తేదీన కేతావత్ దేవిసింగ్ అనే కస్టమర్ గోల్డ్ లోన్ 100025/- తీసుకున్నారు. ఆ వ్యక్తికి కాంటెస్ట్లో విన్ అయ్యినందున వాషింగ్ మిషన్ గిఫ్ట రావడంతో కస్టమర్ కు బ్రాంచ్ మేనేజర్ నరసింహ తెలియజేశారు. అనంతరం గురువారం వనపర్తి ముత్తూట్ ఫిన్ కార్ప్ బ్రాంచ్ మేనేజర్ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాఫీ విత్ ముత్తూట్ కార్యక్రమంలో కస్టమర్లను ఉద్దేశించి రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మల మాట్లాడుతూ ముత్తూట్ ఫిన్ కార్ప్ లో అందించే సేవల ను ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించుకోవాలని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ సంస్థ లో అతి తక్కువ డబ్బుతో ఇన్సూరెన్స్ ప్రీమియం లభిస్తుందని , ఎన్నో వివిధ సేవలు బిజినెస్ లోను గోల్డ్ లోను ,హోమ్ లోన్, పాన్ కార్డ్ ,ఇన్సూరెన్స్ సేవలను వినిగించుకోవాలని ఆయన అన్నారు. .

ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నరసింహ మాట్లాడుతూ..పర్సనల్ యాక్సిడెంట్ ప్రీమియం కేవలం 79 రూపాయలకే ఒక సంవత్సరం లభిస్తుందని అన్నారు.18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల మధ్య వయసు ఉన్న బ్యాంకు ఖాతాదారులందరికీ ఈ పథకం వర్తిస్తుందని ఆయన అన్నారు. కాంటెస్ట్లో విన్ అయినా కేతావత్ దేవిసింగ్ కు శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి వాషింగ్ మిషన్ గిఫ్ట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కోమల జోనల్ మార్కెటింగ్ మేనేజర్ కృష్ణ పవన్ ఇన్సూరెన్స్ జోనల్ మేనేజర్ ఇంతియాజ్, అరవింద్ ముత్తూట్ ఫిన్ కార్ప్ బ్రాంచ్ మేనేజర్ నరసింహ, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ యాదగిరి , రాఘవ, సిల్మర్థి ఆంజనేయులు, అంజలి , అరవింద్ , హరిణి , ముత్తూట్ ఫిన్ కార్ప్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు .

# పూలే స్ఫూర్తితో బీసీలంతా ఏకం కావాలి”



తొలి సమయం తొర్రూరు, నవంబర్ 28 సంఘ సంస్కర్త, వెనుకబడిన బడుగు బలహీనులైన బహుజన వర్గాల ఆశాజ్యోతి, ప్రేరణా ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితోనైనా ఈనాడు బీసీలంతా ఏకం కావాలని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి పిలుపునిచ్చారు. నవంబర్ 28, మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు తొర్రూరు బస్టాండ్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఉద్దేశించి దొనికెన ప్రసంగించారు.

భారతీయ సమాజంలో నాడు కుల వివక్ష, విద్య వివక్ష, సంఘ వివక్ష, వాక్కు వివక్ష, అంటరానితనం, స్త్రీ బానిసత్వం, స్వేచ్ఛ సమానత్వం లాంటి వాటిలో శతాబ్దాల తరబడి వివక్షత పేరుకుపోవడం వలన పూలే కూడా వివక్షకు గురై ఎన్నో అవమానాలు, ఇబ్బందులు పడ్డారని, వాటన్నిటినీ ఎంతో ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని పోరాడి, ఆత్మ పరిశీలన చేసుకొని, కృంగి పోకుండా, అధైర్య పడకుండా, వెనకడుగు వేయకుండా చైతన్యం పొంది సమాజంలోని సామాజిక వైషమ్యాలను, రుగ్మతలను రూపుమాపాలని ఆనాడే కంకణబద్ధుడైన మహనీయుడు పూలే అని దొనికెన అభివర్ణించారు. ఏండ్ల తరబడి బీసీలు కూడా విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వెనుకబడి ఎన్నో రంగాల్లో అణచివేతకు గురవుతూ, హక్కులను, అధికారాలను కోల్పోతున్నారని, పూలే వర్ధంతి సందర్భంగా వారిని, వారు చేసిన గొప్ప గొప్ప కార్యాలను గుర్తు చేసుకొని, ప్రేరణ పొంది, ఇప్పటికైనా బీసీలు జ్ఞానవంతులై ఒక్కతాటిపై నిలబడి పోరాటాలు చేయాలని దొనికెన సూచించారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్క పదవికి బీసీలనే నిలబెట్టి, ఐక్యంగా గెలిపించుకొని బీసీల సత్తాను చాటాలని దొనికెన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, రామనర్సయ్య, రామచంద్రయ్య, నర్సయ్య, రవి,ఆశయ్య, కుమార్, ఐలయ్య, సదాకర్, ఉపేందర్, రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.కృతజ్ఞతలు ధన్యవాదములతో, మీ సోదరుడు, దొనికెన కుమారస్వామి,సామాజికవేత్త,

# ఖమ్మం - టి ఆర్ పి శక్తికి కొత్త దిశ

### గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు టీఆర్పి అలడి




తొలి సమయం, ఖమ్మంనవంబర్, 28. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకుటీఆర్పి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి అదనపు బాధ్యతలను స్వీకరించిన వెంటనేపార్టీ విస్తరణ %-% బహుజన ఆత్మవిశ్వాస పునరుద్ధరణ %-% బీసీ హక్కుల కోసం సమర శంఖారావంతోడ్పాటుతో సమగ్ర పర్యటన నిర్వహించారు. ఖమ్మం జిల్లా టిఆర్పి అధ్యక్షులు విశ్వనాథంతో జరిగిన సమావేశంలోపార్టీ సంస్థాగత నిర్మాణానికి కావలసిన దిశానిర్దేశాలు, స్పష్టమైన మార్గసూచీలు వివరించారు.అనంతరం, నర్సయ్య గౌడ్ సమక్షంలో పలువురు ప్రజానాయకులు పార్టీ కండువా కప్పుకొని టిఆర్పి మహాజన శ్రేణిలో చేరడం పట్ల హర్షం వ్యక్తమైంది. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ౧ టి ఆర్ పి అలజడి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంగొల్లపల్లి తండా నుండి రేపు సర్పంచ్ నామినేషన్ వేయబోతున్న నాయకులునర్సయ్య గౌడ్ మార్గదర్శకత్వం కోరుకుంటూ పార్టీపై విశ్వాసం మరింత బలపరిచారు.అదే విధంగా రఘునాథపాలెం మండలం చందు నాయక్ కూడారేపు సర్పంచ్ నామినేషన్ వేయనున్నట్లు తెలుపుతూ,పార్టీ కండువా కప్పుకొని టిఆర్పిలో చేరారు. సోషల్ మీడియాటిఆర్పి ఉద్యమానికి నూతన అస్త్రం.ఉత్తర తెలంగాణ టిఆర్పి సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల శ్రీనివాస్ గౌడ్ ,ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ ముక్కంటి సాయి చరణ్ పటేల్,కొత్తగూడెం సోషల్ మీడియా కన్వీనర్ చంద్రశేఖర్సోషల్ మీడియాను బీసీ సత్తా పెంచే యుద్ధరంగంగా మార్చాలనిర్సయ్య గౌడ్ గారు ప్రేరణనిచ్చారు. బీసీ హక్కులపై ద్రోహం చేసిన ప్రభుత్వాలను ప్రజలు శిక్షించే సమయం వచ్చిందీ.ఒకప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను33% నుంచి 23%కి తగ్గించి అన్యాయం చేసింది.ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అందులోనూ ముందుకుపోయి23%నుండి 17%కి తగ్గించి బీసీలను మట్టికరిపించింది. ఇది కేవలం అన్యాయం కాదు ౧ బీసీలను నట్టేట ముంచే కుట్ర! బీసీ సమాజం మళ్లీ మోసపోతేవారు ఈ సమాజంలో ఉండే పరిస్థితి కూడా ఉండదనినర్సయ్య గౌడ్ తీవ్ర ఆవేదనతో స్పష్టం చేశారు. బీసీ, బహుజన సమాజంఇప్పుడే మేల్కొంటే మన భవిష్యత్తు మారుతుంది.టిఆర్పి అంటేఅభిమానుల పార్టీ కాదు ౧ ఆత్మగౌరవ ఉన్న బహుజనుల ఉద్యమం.బీసీ హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలనుప్రజాస్వామ్యమే జవాబు చెప్పే రోజు దూరంలో లేదు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుటి ఆర్ పి రాష్ట్ర యువ నాయకులు బొడ్డుపల్లి చంద్రశేఖర్,పాకాల నరసింహ్మ,డాక్టర్ కుమ్మరి సూర్యనారాయణ,బి.లింగం యాదవ్,కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వీరన్నారాయణ,ఖమ్మం జిల్లా కార్యదర్శి మహేష్,కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏసుబాపు పటేల్,కోటేశ్వరరావు, ప్రశాంత్, చందులాల్, అంజి, ధనుంజయ, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి నిరంజనుడి నాయకత్వం శ్రీరామరక్ష.







తొలి సమయం, వనపర్తి, నవంబర్ 28భారీగా బి.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు.స్వాగతం పలికిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనపురం మండలం కోతులకుంట తాండ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్యములో మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్ ఆయన సతీమణి చంద్రమ్మ తన అనుచరులు 30మందితో గౌరవ నిరంజన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరినారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గతములో జరిగిన అభివృద్ధి కోసం మళ్లీ అభివృద్ధి జరగాలని నన్ను నమ్మి పార్టీలో చేరిన మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్ మాట్లాడుతూ గౌరవ నిరంజన్ రెడ్డి మా తాండాను చాలా అభివృద్ధి చేశారని రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని మా తాండా అభివృద్ధి కోసం నిరంజన్ రెడ్డి నాయకత్వం మాకు కావాలని నమ్మి కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్ జాత్రు నాయక్,జోహెబ్ హుస్సేన్,సునీల్ వాల్మీకి,చిట్యాల.రాము ఉన్నారు.పార్టీలో చేరిన వారిలో రఘు నాయక్,రాములు నాయక్,రెడ్డి నాయక్,శంకర్ నాయక్,కిషన్ నాయక్, టింగ్య నాయక్,మల్లేష్,శ్రీను నాయక్,మోహన్ నాయక్,లక్మన్ నాయక్,శివ నాయక్, హాతీరామ్ము నాయక్, భీంస నాయక్,సంతోష్ ,వాచ్య నాయక్,లోక్యా నాయక్,మొత్తం 50మంది చేరినారు

దిన పత్రిక
తొలి సమయం



# మీనాక్షి మరో జబర్దస్త్ ఛాన్స్..?



సినీ పరిశ్రమలో ఏ హీరోయిన్ కు ఎంత క్రేజ్ వస్తుందో.. ఏ హీరోయిన్ ఎందుకు ఫేడవుట్ అవుతుందో చెప్పడం కష్టం. కొందరు టాలెంట్ తో మెప్పిస్తూ ప్రేక్షకుల మనసులు గెలుస్తుంటే.. మరికొందరు టాలెంట్ ఉన్నా కూడా అదృష్టం కలిసి రాక అలా వెనకపడుతుంటారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్స్ అంతా కూడా అందం అభినయం రెండిటిలో తమ టాలెంట్ చూపిస్తున్నారు. వారిలో కాస్త స్పెషల్ గా అనిపించిన వారికి వరుస అవకాశాలు వస్తున్నాయి. అలాంటి వారిలో ఒకరిగా పేరు తెచ్చుకుంది ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి ఆ సినిమాతో ఆడియన్స్ ని అలరించింది. ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ గుంటూరు కారంలో మహేష్ మరదలిగా మెప్పించింది మీనాక్షి. గుంటూరు కారంలో ఆమె చేసిన పాత్ర వల్ల ఆమె ఫ్యాన్స్ కాస్త నొచ్చుకున్నా ఆ సినిమాలో నటించడం వల్ల మెగాస్టార్ విశ్వంభరలో ఛాన్స్ అందుకుంది. చిరు నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ విశ్వంభర సినిమాలో మీనాక్షి ఒక ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుండగా లేటేస్ట్ గా అమ్మడికి మరో లక్కీ ఛాన్స్ వచ్చిందని తెలుస్తుంది. విక్టరీ వెంకటేష్ అనీల్ రావిపుడి కాంబోలో రాబోతున్న సినిమాలో మొన్నటిదాకా త్రిష హీరోయిన్ గా నటిస్తుందని వార్తలు రాగా లేటెస్ట్ గా ఈ సినిమాలో మీనాక్షి చౌదరికి ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. ఒకప్పుడు హీరోయిన్స్ సీనియర్ స్టార్ సినిమాల్లో నటించడానికి కాస్త ఆలోచించారు కానీ ఇప్పుడు అలా కాకుండా వచ్చిన ప్రతి ఛాన్స్ చేస్తూ వస్తున్నారు. కింగ్ నాగార్జున నటించిన నా సామిరంగ సినిమాలో ఎలాగైతే ఆషిక రంగనాథ్ నటించి మెప్పించిందో ఇప్పుడు వెంకటేష్ సినిమాకు కూడా మీనాక్షి ఓకే చెప్పింది. అనీల్ రావిపుడి వెంకటేష్ సూపర్ హిట్ కాంబో హ్యాట్రిక్ సినిమాగా వస్తున్న ఈ ప్రాజెక్ట్ లో మీనాక్షి చౌదరి నటించడం ఆమె కెరీర్ కు మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. ఈ సినిమాతో పాటుగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మట్కా సినిమాలో కూడా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా చేస్తుంది. వరుస భారీ సినిమాలతో మీనాక్షి కెరీర్ స్ట్రాంగ్ చేసుకుంటుందని చెప్పొచ్చు.

# గ్లామర్ డోస్ బాగా పెంచిన అర్జున్ రెడ్డి బ్యూటీ



అర్జున్ రెడ్డి చిత్రంతో హీరోయిన్ గా ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ షాలిని పాండే మొదటి సినిమా తోనే బ్లాక్ బస్టర్ సక్సెస్ ని దక్కించుకుంది. ఇలాంటి ప్రియురాలు కావాలని ప్రతి ఒక్క కుర్రాడు అనుకునే విధంగా ఆ సినిమాలో షాలిని పాండే నటించింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అంతగా ఆకట్టుకున్నా కూడా అదృష్టం సరిగా లేక పోవడంతో ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. అర్జున్ రెడ్డి పాత్రలో నటించిన విజయ్ దేవరకొండ టాలీవుడ్ స్టార్ అవ్వగా.. ఆయన ప్రియురాలి పాత్రలో నటించిన షాలిని పాండే మాత్రం సక్సెస్ లు లేకపోవడంతో కొన్ని సినిమాలకే పరిమితం అయ్యింది.

ప్రస్తుతం తెలుగు తో పాటు ఇతర భాషల్లో చిన్నా చితకా సినిమాలు చేస్తున్న షాలిని పాండే మరో వైపు భారీ ఎత్తున సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ అందరిని సర్ ప్రైజ్ చేస్తోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన అందాల ఆరబోత ఫొటోలు షాకింగ్ గా ఉన్నాయి.
మిర్రర్ ముందు నిల్చుని క్లీ వేజ్ షో చేస్తూ అందాల విందు చేస్తూ ఫొటోలకు ఫోజ్ ఇచ్చింది. ఈ మధ్య కాలంలో షాలిని పాండే అందాల ఆరబోత కామన్ అయ్యింది.తాజాగా ఈ ఫొటోలను చూస్తూ ఉంటే ఈ మధ్య కాలంలో అర్జున్ రెడ్డి బ్యూటీ అందాల ఆరబోత మరింత ఎక్కువ అయ్యిందనే టాక్ వినిపిస్తుంది.

# ఇన్నర్ లేకుండా ఓపెన్ అయిన ముద్దుగుమ్మ



మోడల్ గా కెరీర్ ను ప్రారంభించి బుల్లి తెర ద్వారా నటిగా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ షామా సికిందర్. ఈ అమ్మడు 1999 లో మాన్ సినిమా ద్వారా సినిమా రంగంలో అడుగు పెట్టింది. బుల్లి తెర మరియు వెండి తెరపై ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత కు ప్రేక్షకులు ఫుల్ వినోదాల విందును ఎంజాయ్ చేశారు.సినిమాలు చేసింది తక్కువే అయినా కూడా సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫొటోలు మరియు వీడియోలు ఎప్పటికప్పుడు ఈమెను వార్తల్లో నిలుపుతున్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటో షూట్ కనీసం చూపు తిప్పుకోనివ్వడం లేదు. పైగా నోరు కూడా అంత పెద్దగా చూసేలా ఉన్నాయి అనడంలో సందేహం లేదు.ఇన్నర్ లేకుండా ఓపెన్ గా క్లీ వేజ్ షో చేస్తూ ఈ అమ్మడు ఇచ్చిన ఫొటో షూట్ కు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే కదా. ఈ రేంజ్ లో అందాల విందు చేస్తున్న షామా సికిందర్ యొక్క అందాల ఆరబోతకు పాపం ఆశించిన స్థాయి లో సక్సెస్ లు దక్కలేదు.. అంతే కాకుండా రావాల్సిన గుర్తింపు రాలేదు అంటూ అభిమానులు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలు బుల్లి తెర పై సందడి చేసిన షామా సికిందర్ ఇంకా వెబ్ సిరీస్ లు మరియు మ్యూజిక్ ఆల్బమ్స్ తో కూడా అందాల విందుతో ఎంటర్ టైన్మెంట్ ను అందిస్తూ ఉంది. ఈ అమ్మడి యొక్క ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ తెగ షేర్ అవుతున్నాయి. ఈ ఫొటోలతో అయినా ఈ అమ్మడికి వరుసగా ఆఫర్లు రావాలని కొందరు కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమా చూడాలి.

# ఇలియానా బిడ్డకు తండ్రి ఎవరంటూ ప్రశ్నల వర్షం!






ఇలియానా డిక్రూజ్ తన మొదటి బిడ్డను ఆశిస్తున్నట్లు సోషల్ మీడియాల్లో హింట్ ఇచ్చింది. హింట్ ఇచ్చిన వెంటనే దీని మీద సోషల్ మీడియా లో పెద్ద ట్రేండింగ్ టాపిక్ అయ్యింది . రక రకాల అవమానకర మెసేజ్ లు దర్శనం ఇచ్చాయి . అయితే తాను గర్భిణి అయితే ఇల్లీ అభిమానులు శ్రేయోభిలాషులు కామెంట్ల విభాగంలో ఓవైపు అభినందిస్తున్నా.. చాలా మంది బిడ్డ తండ్రి ఎవరు? అంటూ ప్రశ్నిస్తున్నారు.
మీకు వివాహమైందా? పుట్టబోయే బిడ్డకు తండ్రి ఎవరు? అని ఒక నెటిజన్ ప్రశ్నించగా.. ఫాదర్ కౌన్? అంటూ మరొకరు ప్రశ్నించారు. దయచేసి మీరు అన్ని వివరాలను పంచుకోగలరా? అంటూ ఇలియానాను అడిగారు. తాను తల్లి కావాలనుకున్నప్పుడు బిడ్డ తండ్రి ఎవరో దాచాల్సిన అవసరం ఏం ఉంది? అని మరికొందరు సందేహం వ్యక్తం చేసారు.ఇలియానా గతంలో విదేశీ ఫోటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ తో రిలేషన్ షిప్ లో ఉంది. అతడితో బ్రేకప్ అయ్యి చాలా కాలమైంది. ఆ తర్వాత ఇటీవల కత్రిన-విక్కీ జంటతో పాటు బీచ్ వెకేషన్ లో కత్రిన కైఫ్ సోదరుడు సెబాస్టియన్ లారెన్ మిచెల్(45) తో ఇల్లీ బేబి జంటగా ప్రత్యక్షమవ్వడంతో ఆ ఇద్దరి నడుమా ఏదో జరుగుతోందంటూ పుకార్లు షికార్ చేసాయి. ఈ జంట ముంబైలో ఓ అపార్ట్ మెంట్ లో సహజీవనం చేస్తున్నారని కూడా కథనాలు వచ్చాయి. అయితే ఇప్పుడు బిడ్డ తండ్రి ఎవరు? అన్నది సస్పెన్స్ గా మారింది. బహుశా సరోగసీలో బిడ్డను కంటోందా? అన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇంకా ఎందుకని ఇలియానా దాస్తోంది? ఆ రహస్యాన్ని ఓపెనయ్యేదెపుడు? అంటూ ఉత్కంఠ నెలకొంది.
నిజానికి ఇటీవలి కాలంలో సెలబ్రిటీల్లో ప్రతిదీ దాపరికంగా మారింది. సెన్సిటివ్ మ్యాటర్స్ ని కూడా పబ్లిసిటీ స్టంట్ కోసం ఉపయోగించుకోవడం .. అభిమానుల్లో ప్రజల్లో స్పెక్యులేషన్ పెరిగేందుకు క్వశ్చన్ మార్క్ ని రెయిజ్ చేయడం చూస్తున్నదే. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితంలో ఏం జరుగుతోందో తెలుసుకోవాలన్న ఆత్రుత ప్రజల్లో ఉంటుంది కాబట్టి దానిని ఏదైనా ప్రొడక్ట్ ప్రచారం కోసం కూడా తెలివిగా ఉపయోగించుకోవడం చూస్తున్నాం. గతంలో మలైకా అరోరా.. పాయల్ ఘోష్ .. సానియా మీర్జా తదితరులు ఇదే తరహాలో రియాలిటీ షో కోసం గిమ్మిక్కులను ఫాలో కావడంతో తీవ్ర విమర్శల్ని ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఇలియానా కూడా అలాంటి లాజిక్ నే అనుసరిస్తోందా? అన్న సందేహం నెలకొంది.
మెడలో మామా అంటూ పెండెంట్ లాకెట్ ప్రదర్శన.. అడ్వెంచర్ బిగిన్స్ అంటూ హింట్ ఇవ్వడం ఇదంతా చూస్తుంటే ఇలియానా ఏదైనా రియాలిటీ షో చేస్తోందా?
లేకపోతే సింగిల్ పేరెంట్ గా తన బిడ్డను పరిచయం చేయాలనుకుంటోందా? లేక సరోగసీ(అద్దె గర్భం)లో బిడ్డను కంటున్నానని ప్రకటించి సస్పెన్స్ కి తెర దించుతుందా? ఏదో ఒక నిజం బయటపడే వరకూ వేచి చూడాల్సిందే. కెరీర్ అంతంతమాత్రంగానే ఉన్న ఇలాంటి సమయంలో ఇలియానా ఈ ట్విస్టులేమిటో.. ఇంతకీ ఎలాంటి మ్యాజికల్ ప్రకటన చేయబోతోందో వేచి చూడాలి.

# పొట్టి డ్రెస్సులో బుట్టబొమ్మ పరువాలు.. స్టన్నింగ్

గోపికమ్మా చాలును లేమ్మా ఈ నిదురా.. అంటూ గోపిక వేశంతో అందర్నీ ఆశ్చర్య పరిచి బుట్టబొమ్మా.. బుట్టబొమ్మ డ్యాన్స్ తో టాలీవుడ్ ను ఓ ఊపు ఊపిన పూజా హెగ్డే గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్క్ అనే తమిళ సినిమాతో 2012లో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ... ఒక లైలా కోసం చిత్రం ద్వారా టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చింది.
ఆ తర్వాత ముకుంద డీజే రంగస్థలం అరవింద సమేత మహర్షి అల వైకుంఠపురంలో వంటి బ్లాక్ బస్టర్ హిట్టు చిత్రాల్లో నటించి తన టాలెంట్ ప్రూవ్ చేసుకుంది. అతి తక్కువ కాలంలోనే తన అందం అభినయంతో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఓ వైపు సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాల ద్వారా తన అభిమానులకు టచ్ లో ఉంటుంది. తాజాగా ఈ పొడుగు కాళ్ల సుందరి ఇన్ స్టా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది.
అందులో రెడ్ కలర్ పొట్టి డ్రెస్సులో అదిరిపోయింది. అందాలన్నీ ఆబోస్తూనే కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తోంది. ఎద అందాలు క్లీవేజ్ తో పాటు నడుము ఒంపుసొంపులు థైస్ అందాలను చాలా క్లియర్ గా చూపిస్తోంది.

హెయిర్ లీవ్ చేసి స్పెక్స్ చేత వట్టుకొని.. దాని కొన కొరుకుతూ చాలా స్టైలిష్ గా కూర్చుంది. అలాగే డ్రెస్సుకు మ్యాచింగ్ రెడ్ కలర్ పెన్సిల్ హిల్స్ వేసుకొని అందాలను ఆరబోస్తోంది.

పడుకొని కూర్చొని సోఫాపై నిల్ డౌన్ చేస్తూ రెచ్చిపోయింది. అసలే అందగత్తె.. ఆపై రెడ్ డ్రెస్సు... విపరీతమైన అందాల ఆరబోత... అబ్బో ఈ ఫొటోలో అమ్మడి అందం గురించి వర్ణించాలంటే కవులు దిగిరావాల్సిందే అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. నీ అందాన్ని తట్టుకోలేక పోతున్నామని హాట్ నెస్ ఓవర్ లోడెడ్ క్యూట్ బ్యూటీ అంటూ చెప్పుకొస్తున్నారు.
థైస్ అందాలతో పాటు ఎద అందాలు అదిరాయి అంటూ మరికొంత మంది కామెంట్ల రూపంలో తమ మనసులోని భావాలను వెల్లడిస్తున్నారు. ఈ డ్రెస్సులో పూజ అందాలు అన్నీ కనిపిస్తుండగా... ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్లు చేస్తున్నారు. మీరూ ఓ లుక్కేసేయండి ఈ పొడుగు కాళ్ల సుందరిపై.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101